తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు:250/-లు బహుమతి పొందిన కథ

# దీవెన

కె. పాలభాస్కరి

'గంట క్రితం సంధ్యకి, ఇప్పటి సంధ్యకీ ఎంత తేడా కనిపిస్తోంది! ఆ నవ్వు, గలగల కబుర్లు ఏమయ్యాయి. ఈ మౌనం ఏమిటి? శూన్యంలోకి చూసే ఆ చూపులు పక్కన ఉన్న నా ఉనికినే గమనించనంతగా ఎందుకు వుంది? ఆరోగ్యం బాగోలేదా?' మెల్లగా సంధ్యవైపు తిరిగి:

"సంధ్యా......సంధ్యా..."

"ఊఁ" ఎటో చూపులు.

"అలా వున్నావేం?"

"........................."

"రైలు టైముకే వచ్చింది" నవ్వుతూ అన్నాను.

"మీ అన్నయ్య వాళ్ళ ఊరురమ్మన్నాడు".

"ఊఁ"

"వెళ్దామా?"

"ఊఁ"

"నేను చేప్పేది వింటున్నావా?"

"ఊఁ"

"ఏమన్నానో చెప్పు"

"ఏమిటి?" చిన్నగా అంది.

"నేను చెప్పింది వినలేదు కదూ!"

"ఊఁ"

"ఊఁ...ఏమిటి? వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను. ఆ పరధ్యానం ఏమిటి? ఏమయింది నీకు? మీ అన్నయ్య వెళ్ళిపోయాడనిదిగులా?" చివరి మాటకి నా స్వరం లాలనగా మారింది.

"కాదు"

"మరేమిటి?"

"అన్నయ్య దీవించిన దీవెన గురించి ఆలోచిస్తున్నాను"

"ఏమని దీవించాడేమిటి?" నవ్వుతూ అన్నాను.

"నాకు కొడుకు పుట్టాలని"

"మరింకేం! ఆనందంతో గంతులువెయ్యక, ఈ నిరాశ దేనికి?"

"నాకేమీ గంతులు వెయ్యాలని లేదు!"

"అదే......ఎందుకని?"

"మొగపిల్లాడిని పెంచాలంటేనే భయంగా వుంది".

"భయం దేనికి......మొగపిల్లాడి తల్లివయితే




నీకెంత గౌరవం".

"ఏమో బాబు...అబ్బాయి అంటేనే భయంగా వుంది".

"పెద్దవాడయి ప్రేమ వివాహం చేసుకుంటాడని భయమా?"

"కాదు".

"మనల్ని వదిలేసి ఫారెన్ వెళ్ళిపోతాడని దిగులా?"

"మన అబ్బాయి ఫారెన్ వెళ్ళాలంటే చదువుకోవాలికదా!"

"చదివిద్దాము".

"మనం చదివించినా వాడుచదువుకోవద్దూ!"

"ఎందుకు చదువుకోడు".

"ఈ రోజుల్లో పిల్లలు చెప్పిన మాట వినరండి. తల్లితండ్రులంటె బొత్తిగా భయం లేదు. చెప్పిన మాట వినరు. స్ట్రయిక్‌లు అంటారు...అల్లర్లు చేస్తారు. వాళ్ళు హీరోలను కుంటారు. మనకి అబ్బాయి వద్దండి" దిగులుగా అంది సంధ్య.

"మన బాబుని చాలాజాగ్రత్తగా పెంచుకుందాము" ధైర్యం చెప్పాను.

"లాభం లేదండి" నిరాశగా అంది.

"పోనీ...పాప బాగుంటుందేమో? నీలాగేఅందంగా వుంటుంది. చెప్పిన మాట వింటుంది. బుద్ధిగా మన మాట వింటుంది. ఏమంటావు?"

"ఆడపిల్లయితే...మన పనులు చెయ్యాలా? ఎంత చులకనగా మాట్లాడుతున్నారూ" ఆవేశంతో అంది సంధ్య.

"ఛ...ఛ...సరిగ్గా అర్థం చేసుకో సంధ్యా"

"........." కోపంతో మూతి ముడిచింది.

"మన పాపని బాగా చదివిద్దాము- సరేనా" బతిమాలే ధోరణిలో అన్నాను.

"ఏమిటోనండి...కాలేజీకి పంపాలంటేనే భయంగా వుంది. ఆడపిల్లకి రక్షణ లేదు. దేశంలో ఎన్నిమార్పులు వచ్చినా ఆడపిల్ల జీవితంలో మార్పులేదు. ఆడపిల్లకి గౌరవంలేదండి. ఆడపిల్లంటె ఆటవస్తువనుకుంటున్నారు. రోడ్డు

మీద అమ్మాయిల్ని నడవనిస్తున్నారా? సాటి మనిషిగా గుర్తిస్తున్నారా? ఎన్ని అవమానాలో భరించాల్సి వస్తోంది''- సంధ్య కళ్ళుతడయ్యాయి చెప్పినప్పుడు.

''పాపకి ఇంట్లోనే 'ట్యూషన్' పెట్టి చదివిద్దాము. మంచి కుర్రాడిని చూసి పెళ్లి చేద్దాము. మన పాప సుఖంగావుంటుంది. అవునుకదూ?''

''అమ్మో... పెళ్ళే! పెళ్ళంటేనే గుండె దడ దడలాడుతోంది.''

''ఎందుకు?''

''అమ్మో... పెళ్ళంటే మాటలా. ఎన్నో రకాలుగా ఆలోచించాలి! ముందు అబ్బాయికి ఎలాంటి వ్యసనాలు లేకుండా వుండాలి. వేలకి వేలు గుమ్మరించే శక్తి వుండాలి. అత్తా, ఆడ బడుచులు మంచివాళ్ళయి వుండాలి. ఇవన్నీ మన చేతుల్లో వున్నాయా? మనం చెయ్యగలమా? మన పాపని సుఖపెట్టగలమా?'' బొంగురు పోయిన కంఠంతో దిగులుతో అంది.

''సంధ్యా...మీ అన్నయ్య దీవెనకి నీలో ఇన్ని రకాల ఆలోచనలు పుట్టుకొచ్చాయా. దేనికీ సరయిన సమాధానం దొరకలేదు. అవునా?''

## పెద్దమనిషి

సూర్యుడులేని సందుచూచి
చీకటి దొంగను పంపించేది - రాత్రి
తెల్లారేదాకా నక్షత్రాల కళ్ళతో
కాపలా కాస్తున్నానని
మళ్ళీ బుకాయించేదీ రాత్రే

—రావి రంగారావు

''ఊ''

''ఎన్ని నెలల్లో తండ్రిని అవుతానో చెప్ప'' సంతోషంతో అన్నాను.

''నేను ఎలా చెప్పగలను''

''నీకు తెలియదా!'' ఆశ్చర్య పోయాను.

''అన్నయ్య దీవించాడని చెప్పాను కాని, మీరు తండ్రి కాబోతున్నారని చెప్పలేదు'' కొంటె నవ్వుతో జవాబిచ్చింది శ్రీమతి.

''మరి...మతి పోగొట్టేటంత నీ ఆలోచనలు ఎందుకు?''

''మీరూ ఆలోచించండి. నేను చెప్పిన దాంట్లో అబద్ధం వుందా? నాకేమిటో...ఒకటే భయం. ఆలోచనలు తెగటంలేదు''.

''నీ ఆలోచనలు అర్థంలేనివి. లేనిపోని భయాలు. అనవసరంగా ఏవేవో ఊహించు కుంటున్నావు''.

''ఏమో...''

''సంధ్యా...నీకిన్ని భయాలు వుంటే... మనకి పిల్లలే వద్దు. ఇదే నయం. ఏమంటావు''

''మనల్ని...అమ్మా నాన్నా అనేవాళ్ళు వద్దా. పిల్లలులేని ఇంటికి కళే వుండదు''

''ఆలోచిస్తూ తెల్లవార్లూ కూర్చో. నేను పడుకుంటాను'' విసుగ్గా అన్నాను.

''మీకు చీమ కుట్టినట్టయినా లేదు. తిన్నగా జవాబివ్వరు!''

''సంధ్యా......మనకి ఇప్పుడప్పుడే ఈ దిగుళ్ళ జోలికి పోవలసినవసరం లేదు.''

''ఎప్పటికయినా తప్పదు కదా! ఆ రోజు రాకపోతుందా!''

''వచ్చాకే ఆలోచించుకోవచ్చును. ఇంక నోరుమూసుకుని పడుకో'' కసురుకున్నాను.

''మీరు ఎప్పుడూ ఇంతే'' గొణుగుతూ లైటు ఆర్పింది సంధ్య. ●


జూన్ 26 విడుదలలు

ఆంధ్రజ్యోతి-పద్మాలయ నవలానవ మోహిని సస్పెన్స్ థ్రిల్లర్ పోటీలో బహుమతి పొందిన
హోతా పద్మినీదేవి
ఆంధ్రజ్యోతి సెన్సేషనల్ సీరియల్
*నీడలతో క్రీడలు
వెల: రూ. 25/-

మయూరి వారపత్రికలో సీరియల్‌గా ప్రచురింపబడ్డ అందాల తార
జయప్రద
ప్రేమించే వారికోసం అందించిన రొమాంటిక్ థ్రిల్లర్
*ప్రేమించుకుందాం
వెల: రూ. 20/-

నండూరి విఠల్
*సీతాపతీయం
వెల: రూ. 13/-
ఆంధ్రభూమి వారపత్రిక సీరియల్

కె. నిర్మల
*జీవనసమరంలో
వెల: రూ. 13/-

శ్రీమతి హరిచందన
*కళ్యాణి
వెల: రూ. 18/-

శ్రీమతి జి. భవాని కృష్ణమూర్తి
*చైతన్య
వెల: రూ. 20/-

యస్. భారతీదేవి
* ప్రేమకు జీవం... వెల: రూ. 18/-

TULASI

పద్మాలయ పబ్లికేషన్స్
రామమందిరం వద్ద, ఏలూరు రోడ్డు, విజయవాడ-2

వనితా జ్యోతి
సచిత్ర మాసపత్రిక

వనితాభ్యుదయానికి
అత్యున్నత రాజపథం
'వనితాజ్యోతి' నెలనెలా
పఠనం





వనితల
మనోభావాలను
ప్రతిబింబిస్తూ
మిమ్మలరిస్తున్న
ఉత్తమ శ్రేణి పత్రిక